Digital, tmedia.net.in
# టీ-మీడియా
tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5
GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN
మంగళవారం 29/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## గద్వాలలో బోల్తాపడిన ట్రావెల్స్ బస్సు..

**⏭ 37 మంది విద్యార్థులకు తప్పిన ప్రాణాపాయం**



**టి మీడియా , సెప్టెంబర్ 28, జోగులాంబ గద్వాల :** జోగులాంబ గద్వాల జిల్లాలో విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. మానవపాడు మండలం బోరవెల్లి స్టేజి సమీపంలో 44వ జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున తమిళనాడుకు చెందిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి బోల్తాపడింది. ప్రమాద సమయంలో బస్సులో 37 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే వారంతా స్వల్ప గాయాలతో బయటపడటంతో పెద్ద ప్రమాదం తప్పింది.తమిళనాడులోని సేలం హోలీక్రాస్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు హైదరాబాద్ వండర్లాకు విహారయాత్ర కోసం బస్సులో బయలుదేరారు. బోరవెల్లి వద్ద బస్సు వేగంగా వెళ్తుండగా అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పెద్ద ప్రమాదం తప్పడంతో విద్యార్థులు, వారి వెంట ఉన్నవారు ఊపిరిపీల్చుకున్నారు. గాయపడిన విద్యార్థులను చికిత్స కోసం అలంపూర్ చౌరస్తాలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు .

# దేవాదాయ శాఖలో అవినీతి జలగలు..

**⏭ ప్రధాన ఆలయాల సెక్షన్‌లో అడ్డగోలు వసూళ్లు!**

**టి మీడియా , సెప్టెంబర్ 28, హైదరాబాద్ బ్యూరో :** ఆ సెక్షన్‌లోకి ఒక ఫైల్ వెళ్లిందంటే చాలు.. అది కమిషనర్ వరకు వెళ్లి.. తిరిగి ఆ ఉత్తర్వుల కాపీ వచ్చే వరకు జరిగే తతంగమంతా ఆ సెక్షన్ సిబ్బంది చేతుల్లోనే ఉంటుంది. సెలవులు మొదలు ప్రమోషన్ల వరకు పెద్ద దేవాలయాలకు సంబంధించి ఉద్యోగపరమైన రకరకాల అంశాలు ఆ సెక్షన్ చేతిలోనే ఉంటాయి. కమిషనర్‌ను కలిసినా, ఆ సెక్షన్ ఉద్యోగి కరుణించనిదే సంబంధిత ఫైల్ ఒక్క అడుగు కూడా ముందుకు కదలదు.
ఇందుకోసం ఆ ఉద్యోగులను ప్రసన్నం చేసుకోవాలి. వారు అడిగింది ముట్టజెప్పాలి. తెలంగాణ దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలోని బీ సెక్షన్‌లో జరుగుతున్న అక్రమాల బాగోతమిది. రాష్ట్రంలోని వేములవాడ, కొండగట్టు, కొమురవెల్లి, భద్రాచలం, జోగుళాంబ వంటి దేవాలయాలకు సంబంధించి ఏ ఫైల్ అయినా బీ సెక్షన్‌కు వెళ్లాల్సిందే. ఆ సెక్షన్‌లో ప్రతిరోజూ లక్షల రూపాయలు చేతులు మారుతుంటాయి. ఒక్కో ఫైల్‌కు ఒక్కో రేటు! ఆ ప్రకారం ముడుపులు చెల్లిస్తేనే ఫైల్ ముందుకు పోతుంది. ఈ వ్యవహారం కమిషనర్‌కు తెలిసినా, ఆయన ఎన్నిసార్లు మందలించినా అక్రమార్కుల్లో మాత్రం మార్పు రావడం లేదని దేవాదాయ అర్చక ఉద్యోగులు చెప్తున్నారు.

**కీలక అధికారికి వాటాలు!**

అతను బీ సెక్షన్‌లో ఒక ఉద్యోగి. ప్రతినెలా అతని బ్యాంకు ఖాతాకు వేల రూపాయల ముడుపులు చేరుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. అయితే, ఈ లావాదేవీలను అతను నేరుగా చేయకుండా, తన దగ్గర ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా, తాను నివసించే బహదూర్‌పురా ప్రాంతంలోని తన మిత్రుల నంబర్ల ద్వారా చేస్తున్నాడని ఆ సెక్షన్ ఉద్యోగులు చెప్పుకొంటున్నారు. ఈ విషయంలో అతనిపై ఎన్నిసార్లు, ఎంతమంది కమిషనర్లకు ఫిర్యాదులు చేసినా తన సామాజికవర్గ ముఖ్య ఉద్యోగులతో పైరవీలు చేయించుకుంటూ, వారికి తన ఆదాయంలో వాటాలు ఇస్తూ మొత్తం మేనేజ్ చేస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. ఇది ఈ ఒక్క ఉద్యోగికే పరిమితం కాలేదు.దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలోని కొన్ని సెక్షన్లలో కొందరు ఉద్యోగులు చేస్తున్న అరాచకాలతో తాము విసిగిపోతున్నామని దేవాలయాల అర్చక ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. గతంలో ఈ వ్యవహారాలకు సంబంధించిన ఆడియో రికార్డులు కూడా వైరల్ అయ్యాయి. తమ యూపీఐ లావాదేవీలకు సంబంధించి అధికారిక ఖాతాల్లోకే వేర్వేరు అకౌంట్ల ద్వారా డబ్బులు పంపించుకొంటున్నారని, కొందరేమో తమ




కార్యాలయ ఆవరణలోకి వచ్చిన వారిని అక్కడి నుంచి వెనుక వైపునకు రమ్మని చెప్పి, కార్యాలయం పక్క సందులో ఉన్న హోటల్ వద్దకు కానీ, ఎదురుగా ఉన్న జిరాక్స్ సెంటర్‌కు కానీ పిలిచి అక్కడ తీసుకొంటున్నారని చెప్పారు. ఈ విషయంలో ఒక కీలక అధికారి కూడా ఈ అక్రమార్కులకు సహకరిస్తూ తన వాటా తాను తీసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ఫిర్యాదులు చేసినా ఫలితం లేదు!**

ఇది ఒక్క సెక్షన్‌కే పరిమితం కాలేదు.. ఆ శాఖలో గ్రౌండ్‌ఫ్లోర్ నుంచి పై అంతస్తు వరకు ప్రతిచోటా ఇదే దందా నడుస్తున్నదని, ముఖ్యమైన విభాగాలు చూసే కొందరు ఉద్యోగుల కారణంగా మొత్తం శాఖకే చెడ్డ పేరు వస్తున్నదని ప్రధాన కార్యాలయంలో ఓ ఉన్నతాధికారి అభిప్రాయపడ్డారు. ప్రతి దేవాలయానికీ సరుకులు సరఫరా చేసే ఒక కాంట్రాక్టర్ సామాజికవర్గానికి చెందిన ఓ ముగ్గురు ఉద్యోగులైతే సిండికేట్‌గా మారి ఏకంగా శాఖలో కమిషనర్ పేషీ వరకు మొత్తం వ్యవహారం నడుపుతున్నారని దేవాదాయ శాఖలో గుసగుసలు వినిపిస్తున్నాయి.కొందరు అధికారులైతే తమ పరిధిలోని ఆలయాల నుంచే ఉదయం టిఫిన్ మొదలుకొని రాత్రి భోజనం వరకు ఇంటికే తెప్పించుకుంటున్నారనే చర్చ జరుగుతున్నది. ఇటీవల గ్యాస్ కొరత కారణంగా ఈ భోజనాలు, అన్నదానాలు కొంతకాలం ఆగిపోయినా మళ్లీ వ్యవహారం మొదలైనట్టు తెలిసింది. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన అధికారుల వ్యవహారంతోపాటు పలువురు ఉద్యోగుల అవినీతిపై ఆధారాలు సహా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందినా ఎవరూ మాట్లాడే పరిస్థితి లేదు. తమకు ఉన్న పరిచయాలు, ఎంతోకాలంగా తాము అదే సీటులో ఉంటూ అధికార పార్టీకి చెందిన రాజకీయ నాయకులతో ఉన్న సంబంధాలు, ప్రత్యేకించి ఆ శాఖ ప్రధాన అధికారులు, అదనపు అధికారులను మంచి చేసుకొనే క్రమంలో చేసే ఆర్జితసేవలు అక్రమార్కులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. గతంలో మంత్రి ప్రవేశపెట్టిన ఈ-ఆఫీసు ముచ్చటైతే ఎప్పుడో అటకెక్కింది.
ఈ-ఆఫీసు అంటే అదెక్కడ అనే పరిస్థితి ప్రస్తుతం బొగ్గులకుంట కార్యాలయంలో కనిపిస్తున్నది. ఇదిలాఉంటే, ఉద్యోగులకు ఆ శాఖ పరంగా వర్తించాల్సిన కొన్ని పథకాల దరఖాస్తుల (మిగతా 2లో)

## భూసమస్యల శాశ్వత పరిష్కారానికి రీసర్వేనే ఏకైక మార్గం

**⏭ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**టి మీడియా , సెప్టెంబర్ 28, హైదరాబాద్ బ్యూరో :** భూసమస్యల శాశ్వత పరిష్కారానికి రీసర్వేనే ఏకైక మార్గమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, భూభారతిపై వనపర్తి కలెక్టరేట్?లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. రైతులకు శాశ్వత ప్రయోజనం కలిగేలా సర్వే చేయాలని మంత్రి సూచించారు.
వేలాది మంది సర్వేయర్లకు లైసెన్సులు మంజూరు భూభారతి కింద తొలిదశలో ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాల్లో సర్వే చేయనున్నట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. నక్షాలు లేని 413 రెవెన్యూ గ్రామాల్లోనూ దశలవారీగా భూసర్వే చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి భూ పార్సిల్‌కు ప్రత్యేక గుర్తింపు, జియో కోఆర్డినేట్స్‌తో మ్యాపింగ్ చేస్తామని అన్నారు. ధరణి ఇబ్బందులు తొలగించి భూధార్ కార్డులు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. భూసర్వే కోసం అత్యాధునిక రోవర్లను (మిగతా 2లో)

## కోతకు గురైన కాగిత కారిడార్ రహదారి



**⏭ రూ.కోట్ల ఖర్చు వర్షార్పణం!**

**టి మీడియా , సెప్టెంబర్ 28, అమరావతి బ్యూరో :** ఒకటి కాదు, రెండు కాదు, ఏకంగా రూ. 45 కోట్ల పని. అందునా పారిశ్రామికవాడకు నిర్మించే ప్రధాన రహదారి. అలాంటప్పుడు ఎంత నాణ్యత ఉండాలి? ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. కానీ ఇటీవల రెండు రోజుల పాటు కురిసిన వర్షానికే దారుణంగా దెబ్బతింది. ఎక్కడికక్కడే కోతలు, పగుళ్లిస్తున్న కల్వర్టు, ఇలా అడుగడుగునా నాణ్యత లోపాలు దర్శనమిస్తున్నాయి. ఇదీ కాగిత కారిడార్ భారీ రహదారి దుస్థితి.
అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో మిత్తల్ స్టీల్‌ప్లాంట్? నిర్మాణం చేపడుతున్నారు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ (ఏపీఐఐసీ) ఆధ్వర్యంలో సంవత్సరం కిందట కాగిత వద్ద జాతీయ రహదారి నుంచి పాటిమీద గ్రామం వరకు పరిశ్రమకు అనుసంధానంగా ఈ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా 4.5 కిలోమీటర్ల (మిగతా 2లో)

## లొంగిపోయిన మావోయిస్టుల్లో కేసుల ఆందోళన

**⏭ ఝీరం లోయ కేసులో మరణశిక్షతో గుబులు**



**టి మీడియా , సెప్టెంబర్ 28, ఢిల్లీ బ్యూరో :** దేశంలో మావోయిస్టుల శకం ముగిసిందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ వారిపై పెండింగ్‌లో ఉన్న కేసుల విషయంలో మాత్రం అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. దీంతో లొంగిపోయిన మావోయిస్టులను ఇప్పుడు ఒకింత ఆందోళన కలిగిస్తోంది. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లాలో 2013లో కాంగ్రెస్ నిర్వహించిన ర్యాలీపై జరిగిన దాడికి సంబంధించి పది మంది మావోయిస్టులకు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్?ఐఏ) కోర్టు ఇటీవల మరణశిక్ష విధించింది. దీంతో మావోయిస్టుల కేసుల అంశం మరోసారి తెరపైకి వచ్చింది.
లొంగిపోయినవారిపై ఉదారంగా వ్యవహరిస్తాం తాజాగా మరణశిక్ష పడిన వారిలో బర్సె సుక్కు అలియాస్ దేవా కూడా ఉన్నారు. ఈయన గత జనవరిలో తెలంగాణ పోలీసులకు లొంగిపోయారు. మరో వాంటెడ్ వ్యక్తి తిప్పరి తిరుపతి అలియాస్ దేవ్?జీ కూడా పోలీసుల ఎదుట లొంగిపోయారు. అయితే ఇలా లొంగిపోయిన వారిపై ఉన్న కేసులకు సంబంధించి ఉదారంగా వ్యవహరిస్తామని, వారికి గౌరవప్రదమైన జీవితాన్ని కల్పిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి. 29 మంది ప్రాణాలు కోల్పోయిన ఈ ఘటనలో ప్రధాన నిందితుడైన దేవాకు ఇప్పుడు మరణశిక్ష పడటం చర్చకు తెరలేపింది.

**తెలుగు మూలాలు ఉన్నవారున్నారు**

మావోయిస్టు పార్టీ మాజీ కార్యదర్శి గణపతితో పాటు పోలీసు ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయిన కార్యదర్శి నంబాళ్ల కేశవరావు సహా చాలా మంది అగ్రశ్రేణి (మిగతా 2లో)

## 'సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలి'

**⏭ నెక్లెస్‌రోడ్‌లో కాంగ్రెస్ నేతల నిరసన**

**టి మీడియా , సెప్టెంబర్ 28, హైదరాబాద్ బ్యూరో:** సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ ఏఐసీసీ పిలుపు మేరకు తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. హైదరాబాద్?లోని నెక్లెస్ రోడ్?లో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

**'సర్'పై స్పష్టత ఇవ్వాలి**

ఇందిరా గాంధీ విగ్రహం నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఇందులో టీపీసీసీ మహేశ్?కుమార్ గౌడ్, మంత్రులు (మిగతా 2లో)



# దేవాదాయ శాఖలో అవినీతి జలగలు..

(మొదటి పేజీ తరువాయి)
విషయంలో ఆ ఉద్యోగుల పంట పండినట్లేనట. ఎవరైనా ఆ పథకాలకు దరఖాస్తు చేసుకుంటే ఫైల్ పెట్టింది మొదలు పూర్తయ్యే వరకు అడుగడుగునా డబ్బులు సమర్పించుకోవసిందేనని ఉద్యోగులే బాహాటంగా విమర్శిస్తున్నారు. ఆ ముగ్గురు ఉద్యోగులపై సోషల్‌మీడియాలో వైరల్ అయినా, వారు తమ డబ్బులతో జల్సాలు చేస్తున్నారంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా వారి తీరు మారలేదు సరికదా ఎట్లాగూ తమ వ్యవహారం బయటపడింది కదా. ఇక దాపరికం ఎందుకన్న రీతిలో ముడుపుల దందా యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు.

అడుగడుగునా వసూళ్లే..!

దేవాదాయ శాఖ కమిషనర్ ఉండే ప్రధాన కార్యాలయంలో ప్రతి సెక్షన్‌లో అవినీతి రాజ్యమేలుతున్నదని కొందరు అధికారులే చెప్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్చక ఉద్యోగుల ఫైళ్లు కదలాలన్నా, ఆ శాఖకు సంబంధించిన దేవాలయాల పనులకు సంబంధించిన ఫైళ్లను చూడాలన్నా ఒక్కో టేబుల్‌కు ఒక్కో ధర నిర్ణయించారని ఆ శాఖలో పనిచేస్తున్నవారే చెప్పుకొంటున్నారు.

ఎనిమిది నెలల క్రితం ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌ను కమిషనర్ కార్యాలయంలోనే ఏసీబీ అధికారులు పట్టుకున్న సమయంలోనూ ప్రధాన దేవాలయాలకు సంబంధించిన వ్యవహారాలు చూసే బీ సెక్షన్‌లో ఉద్యోగి ఒకరు ఒక ప్రధాన దేవాలయానికి సంబంధించి ఒక ఫైల్ కదలాలంటే పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏసీబీ దాడుల కలకలంతో బయటకు వెళ్లి వెనుక వైపు ఉన్న హోటల్ దగ్గర ఆ డబ్బులు తీసుకున్నారని అప్పట్లో పెద్ద చర్చే జరిగింది. ఆ తర్వాత కూడా ప్రతిరోజూ ఆ ఉద్యోగి కనీసం రూ.యాభైవేలు లేనిదే ఆఫీసు నుంచి బయటకు వెళ్లరని, తనకు రావలసిన డబ్బులను వివిధ రూపాల్లో తీసుకొని తనకు అనుకూలమైన రెండు చోట్ల పెట్టి సాయంత్రం వెళ్లే సమయంలో తీసుకెళ్తారని ఉద్యోగులు చెప్తున్నారు. ఇది ఒక్క సెక్షన్‌కు సంబంధించి సీనియర్ ఉద్యోగి దందా కాగా, కమిషనర్ పేషీ వరకు కొందరు ఉద్యోగులు ఆలయాల వారీగా, అంశాల వారీగా సెక్షన్లలో కీలక ఉద్యోగుల ద్వారా ముడుపుల్లో వాటాలు తీసుకొంటున్నారని సమాచారం. కార్యాలయం వెనుక ఉన్న ఓ ప్రాంతంలో తాము నిర్ణయించిన ధర మేరకు డబ్బులు చెల్లించాలని, లేకుంటే కమిషనర్ పేషీ వరకు ఫైల్ చేరడం, తిరిగి సదరు ఉద్యోగికి రావడం చాలా కష్టమని దేవాదాయ సిబ్బందే చెప్పుకుంటున్నారు.

# ‘సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలి’

(మొదటి పేజీ తరువాయి)
పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, శ్రీధర్? బాబు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితా సవరణపై స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. నెక్లెస్? రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం వద్దకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో ఆ ప్రాంతం సందడిగా మారింది.బీజేపీకి తొత్తుగా వ్యవహరిస్తున్న సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని టీపీసీసీ మహైశ్?కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం స్వతంత్ర వ్యవస్థలో పారదర్శకత ఉండాలని కానీ ప్రస్తుతం ఈసీ పక్షపాతంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దేశ స్వాతంత్ర్య చరిత్రలో ఇంతటి హీనానికి పాల్పడిన సీఈసీ మరొకరు లేరని అన్నారు. పలు రాష్ట్రాల్లో సర్ పేరుతో గెలవాల్సిన పార్టీ గెలవకుండా ఈసీ కుట్రలు చేసిందని ఆయన ఆరోపించారు. కొన్నేళ్లుగా దేశంలో ఓట్ల చోరీ, సీట్ల చోరీ జరుగుతోందని అన్నారు. మోదీ, అమిత్ షాలకు ప్రజాస్వామ్యం అంటే గౌరవం లేదని, ఎప్పటికీ బీజేపీయే అధికారంలో ఉండాలని వారు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. నియంతలా వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ, అమిత్ షాకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.

ఉప ఎన్నిక ఫలితంతో మైండ్ బ్లాక్ అవుతుంది ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రభావం ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉండదని మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఖైరతాబాద్ ఉపఎన్నికలో దిమ్మతిరిగే ఫలితం వస్తుందని చెప్పారు. ఉపఎన్నిక ఫలితం ఎవడు కొడితే మైండ్ బ్లాక్ అవుతుందో అలా ఉంటుందని దానం పేర్కొన్నారు. ఈసీని అడ్డం పెట్టుకొని బీజేపీ ఓటు చోరీ చేస్తోందని, ఎంపీ ఎన్నికల్లో కిషన్ రెడ్డి ఓటు చోరీతోనే గెలిచారని ఆరోపించారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీఈసీ అంశాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాలని కోరారు.

ప్రజాస్వామ్య స్ఫూర్తిని అపహస్యం చేస్తున్నారు సర్? పేరిట 70ఏళ్ల ప్రజాస్వామ్య స్ఫూర్తిని కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అపహాస్యం చేస్తున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ దేశవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ, మిత్ర పక్షాలు ఇప్పటికే అనేక ఆధారాలను బహిర్గతం చేశాయని గుర్తుచేశారు. పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్నా జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయడం లేదని ఆక్షేపించారు. ఇప్పటికైనా ఆయన తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నెక్లెస్ రోడ్డులో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ర్యాలీని ప్రారంభించారు.

# భూసమస్యల శాశ్వత పరిష్కారానికి రీసర్వేనే ఏకైక మార్గం

(మొదటి పేజీ తరువాయి)
సమకూర్చుతున్నామని, వేలాది మంది సర్వేయర్లకు లైసెన్సులు మంజూరు చేసి సర్వే వేగవంతం చేశామని పేర్కొన్నారు.

భూసమస్యల శాశ్వత పరిష్కారానికి రీసర్వేనే ఏకైక మార్గం : మంత్రి పొంగులేటి (జుుం దీష్త్రుతీఫ్)

“భూభారతి కింద తొలిదశలో ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాల్లో సర్వే చేస్తాం. నక్షాలు లేని 413 రెవెన్యూ గ్రామాల్లోనూ దశలవారీగా భూసర్వే చేస్తాం. ధరణి ఇబ్బందులు తొలగించి భూధార్ కార్డులు అందించడమే లక్ష్యం. భూసర్వే కోసం అత్యాధునిక రోవర్లను సమకూర్చుతున్నాం. వేలాది మంది సర్వేయర్లకు లైసెన్సులు మంజూరు చేసి సర్వే వేగవంతం చేశాం. రైతులకు శాశ్వత ప్రయోజనం కలిగేలా సర్వే చేయాలి సాదాబైనామాలు, భూ హద్దుల వివాదాలకు సమగ్ర సర్వేతో పరిష్కరిస్తాం. గ్రామాల్లో ఇళ్ల స్థలాలు, అబాదీ ఆస్తులకు విస్తీర్ణం, హద్దులతో మ్యాపింగ్ చేస్తాం”– పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి విస్తీర్ణం, హద్దులతో మ్యాపింగ్ చేపడతాం

టైటిల్ లేని కుటుంబాల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సాదాబైనామాలు, భూ హద్దుల వివాదాలకు సమగ్ర సర్వేతో పరిష్కారం చేపడతామని పొంగులేటి వివరించారు. పాత రికార్డుల లోపాలు, అబాదీ ఆస్తుల సమస్యలకు సర్వేతో పరిష్కరిస్తామన్నారు. గ్రామాల్లో ఇళ్ల స్థలాలు, అబాదీ ఆస్తులకు విస్తీర్ణం, హద్దులతో మ్యాపింగ్ చేపడతామని తెలిపారు.

# పి హెచ్ సి లో అంగన్ మిలాన్ నిర్వహించిన బిజెపి శ్రేణులు

**టీ మీడియా, సెప్టెంబర్ 28 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య( పి హెచ్ సి) కేంద్రంలో ప్రధాని మోది 25 సంవత్సరాల పరిపాలన దినోత్సవ సందర్భంగా మహిళా మోర్చా వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్వేతా యాదవ్ ఆధ్వర్యంలో పట్టణ పి హెచ్ సి కేంద్రంలో అంగన్ మిలాన్ సేవా కార్యక్రమశీలో ఆశా వర్కర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు కరోనా టైం లో వారి సేవలు ఎనలేనివని కొనియాడారు

ఈ కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు క్రాంతి కుమార్' రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గౌని వేమా రెడ్డి వనపర్తి జిల్లా అధికార ప్రతినిధి కంచ ఆంజనేయులు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్ వో బి సి మోర్చా వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహనాయుడు రామకృష్ణ



అరవింద్ కార్తీక్ యువ మోర్చా నాయకులు చింతకాయల శివ జనరల్ సెక్రెటరీ సర్వేష్ గౌడ్ వో బి సి మోర్చా పెబ్బేరు పట్టణ అధ్యక్షులు ప్రసాద్ గంధం శివ తదితరులు పాల్గొన్నారు

# కోతకు గురైన కాగిత కారిడార్ రహదారి

(మొదటి పేజీ తరువాయి)
పొడవునా, 20 మీటర్ల వెడల్పుతో పనులు చేపడుతున్నారు. ఇందులో 21 కల్వర్టులు నిర్మించారు. భూమి నుంచి మూడు అడుగుల ఎత్తుతో నిర్మాణం జరుగుతోంది. పనులన్నీ దాదాపు తుది దశకు చేరాయి. ఇటీవలే రోడ్డుపై వెట్‌మిక్స్ లేయర్లు వేసి రోలింగ్ చేశారు. దీంతో పాటు డివైడర్ల నిర్మాణం మొదలు పెట్టి సగం మేర పూర్తి చేశారు.

కల్వర్టుల వద్ద భారీగా కోత టన్నుల బరువైన సామగ్రితో వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేలా భారీ వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. యంత్రాలతో ఎప్పటికప్పుడు రోలింగ్ చేయడం, ఇతర హడావుడి చూస్తే చాలా గట్టిగా పని చేస్తున్నారనిపించింది. కానీ ఇటీవల వాయుగుండం ప్రభావంతో రెండు రోజులపాటు నిరంతరాయంగా కురిసిన ఓ మోస్తరు వర్షానికే దీని పనితనం వెలుగులోకి వచ్చింది. రహదారి రెండో కిలోమీటర్ నుంచి కంపెనీ గేట్ ప్రాంతం వరకు నాలుగైదు కల్వర్టుల వద్ద భారీగా కోతకు గురైంది.

ముఖ్యంగా పాత శివాలయం సమీపంలో ఏకంగా 40 అడుగుల మేర రహదారి సగానికి పైగా ధ్వంసమైంది. మరింత కుంగిపోవడానికి బీటలు వారి సిద్ధంగా ఉంది. ఏదైనా భారీ వాహనం ఇటుగా రాకపోకలు సాగిస్తే కచ్చితంగా రోడ్డు దిగిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. కల్వర్టు చాలా మేర బయటకు కనబడుతోంది. ఈ మార్గంలో ఉన్న ఓ కల్వర్టు అప్పుడే బీటలు వారడం పనుల్లో నాణ్యత లోపానికి అద్దం పడుతోంది. రెండు చోట్ల బీటలు స్పష్టంగా బయటకు కనబడుతున్నాయి. దీనికి తోడు కల్వర్టులను దాటి కింద నుంచి నీరు బయటకు పోయే మార్గం సక్రమంగా లేకపోవడం ఓ కారణంగా మారింది.

లోపాలుంటే పునర్నిర్మాణం

రహదారి నిర్మాణంలో కల్వర్టుల వద్ద తాత్కాలిక పని మాత్రమే జరిగిందని కారిడార్ పర్యవేక్షణ ఏఈ లలిత తెలిపారు. ఇక్కడ గ్రావెల్ వేసి, రాతిపేర్పు పటిష్ఠం చేయించాల్సి ఉందన్నారు. కొన్ని చోట్ల రోడ్డును ఆనుకుని రక్షణ కాంక్రీట్ గోడలను నిర్మాణం చేయాలని చెప్పారు. ఏకధాటిగా కురిసిన వర్షానికి తోడు రోడ్డు బాగా ఎత్తుగా ఉండటంతో నీటి ప్రవాహానికి ఇలాంటిచోట్ల కోతకు గురయ్యాయని వివరించారు. పని పూర్తి కానప్పుడు భారీ వర్షాలతో ఇలాంటి ఇబ్బందులుంటాయని వీటిని గుత్తేదారే పక్కాగా సరిచేస్తారని వెల్లడించారు. బీటలు పడిన కల్వర్టును పరిశీలించి లోపాలుంటే కచ్చితంగా పునర్నిర్మాణం చేయిస్తామని లలిత పేర్కొన్నారు.

# జూనియర్ కళాశాలలో మద్యం మరకద్రవ్యాల అవగాహణ ర్యాలీ



**టీ మీడియా, సెప్టెంబర్ 28 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం మద్యం మారక ద్రవ్యాల అనర్థాలపై అవగాహణ పెంపొందించే దిశగా ర్యాలీ నిర్వహించారు విద్యార్థులు గంజాయి మద్యం ధూమపానం గుట్కా పొగాకు తంబాకు కల్తీ కల్లు వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని వాటికి దూరంగా ఉండాలనీ మీ తల్లి తండ్రులు మీపై మీ భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకొన్నారని అందుకే చదువులపై ద్రుష్టి పెట్టాలని శ్రద్ధగా 20 సంవత్సరాలు తల వంచి చదివితే 80 సంవత్సరాలు తల ఎత్తుకొనే గర్వంగా జీవించే జీవితాన్ని ఇస్తుందని అన్నారు ఈకార్యక్రమంలో విద్యార్థులు లెక్చరర్లు ప్రిన్సిపాల్ పాల్గొన్నారు

# అంగన్వాడి టీచర్లకు సన్మానం



**టీ మీడియా, సెప్టెంబర్ 28 ,ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ (రాజకీయ ప్రస్థానం) పూర్తి చేసుకున్న సందర్భంగా, సెప్టెంబర్ 2026 లో 'సేవా సంకల్ప్ అభియాన్' (అంగన్వాడీ మిలన్) లో భాగంగా పసిపిల్లలకు పోషకాహారాన్ని అందిస్తూ సమాజానికి ఎనలేని సేవలు చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్ల సేవలను సత్కరిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమం లో భాగంగా ఆత్మకూర్ పట్టణ ప్రాంతాల్లోని 2,4,5వ అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి, అక్కడ పిల్లలకు అందుతున్న సేవలను,ఆరోగ్యం, పసిపిల్లల పోషణలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీ టీచర్స్ ను సన్మానిచటం జరిగింది. అనంతరం పిల్లలకు ఆటవస్తువులను అందించటం జరిగింది.జిల్లా నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు కేవలం ఆహారం అందించే కేంద్రాలు మాత్రమే కాకుండా, చిన్న పిల్లల సర్వతోముఖాభివృద్ధికి, వారి ప్రాథమిక విద్యకు పునాది వేసే కేంద్రాలుగా ప్రధాని మోదీ నాయకత్వంలో రూపాంతరం చెందుతున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ మిలన్ కార్యక్రమం ఇంచార్జ్ లలితమ్మ , నారాయణ పేట జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు విమలక్క , పుర కౌన్సిలర్స్ చెట్ల లలిత , జిందే జ్యోతి , పుల్లరి భరత్ , ఆత్మకూర్ పట్టణ అధ్యక్షులు మండ్ల సురేష్ , మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ , మహిళా అధ్యక్షురాలు టి జే ఉమా , కిసాన్ మోర్చా అధ్యక్షులు కుమ్మరి మాసన్న , జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఆంజనేయులు , జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి , జిల్లా నాయకులు ఆనంద్ , మక్తల్ అసెంబ్లీ కో కన్వీనర్ రేచింతల శ్రీనివాసులు ,పట్టణ, మండల భూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చా నాయకులు నాయకులు పాల్గొన్నారు.

# లొంగిపోయిన మావోయిస్టుల్లో కేసుల ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)
మావోయిస్టు నాయకులు తెలుగు మూలాలు కలిగినవారే. అయితే దేశంలో ఎక్కడైనా మావోయిస్టులకు సంబంధించిన ఘటన జరిగినప్పుడల్లా వీరిపై కేసులు నమోదయ్యేవి. ఛత్తీస్‌గఢ్ ఎన్?ఐఏ కోర్టు ఇచ్చిన తాజా తీర్పు కూడా ఈ కోవకే చెందుతుంది. గతంలో జరిగిన ఓ దాడికి సూత్రధారిగా ఉన్న బర్సె దేవాకు మరణశిక్ష విధించగా తిప్పరి తిరుపతిని కోర్టు ‘వాంటెడ్’గా పేర్కొంది.

దర్యాప్తు సంస్థల నిర్ణయమేంటో!

దేవా, దేవ్?జీ తెలంగాణ పోలీసులకు లొంగిపోవడం గమనార్హం. మరణశిక్ష పడిన దేవాతో పాటు లొంగిపోకముందే ఛార్జ్?షీట్‌లో వాంటెడ్?గా నమోదైన తిప్పరి తిరుపతి విషయంలోనూ దర్యాప్తు సంస్థలు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాయనే దానిపై ఇప్పుడు ఆసక్తి నెలకొంది. మొత్తంగా ఈ తాజా తీర్పు లొంగిపోయిన మావోయిస్టులపై పెండింగ్‌లో ఉన్న పోలీసు కేసుల అంశాన్ని మరోసారి చర్చనీయాంశంగా చేసింది.

అసలేంటీ ఝీరం లోయ కేసు

2013 మే 25న ఛత్తీస్?గఢ్?లోని బస్తర్ జిల్లాలోని ఝీరమ్ వ్యాలీలోని జాతీయ రహదారిపై కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో భాగంగా పరివర్తన్? ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుంచి తిరుగు ప్రయాణం అవుతుండగా వీరి కాన్వాయ్?ను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు దాడి చేశారు. దాడికి పాల్పడిన వారు మొదట ఐఈడీని పేల్చి, ఆపై కాల్పులు జరపడంతో పాటు గ్రెనేడ్లను విసిరారు. ఈ దాడిలో మొత్తం 29 మంది మరణించారు. మృతుల్లో అప్పటి ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ అధ్యక్షుడు నందకుమార్ పటేల్, ఆయన కుమారుడు దినేశ్?, మాజీ కేంద్ర మంత్రి విద్యా చరణ్?శుక్లాతో పాటు మావోయిస్టులకు వ్యతిరేకంగా సల్వా జుడుం ఉద్యమాన్ని నడిపిన పార్టీ సీనియర్ నాయకుడు మహేంద్ర కర్మ సహా ప్రముఖ నాయకులు మరణించారు.దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఝీరం లోయ మావోయిస్టు దాడి కేసుపై తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని జగ్దల్‌పూర్‌లో ఉన్న ఎన్ఐఏ కోర్టు విచారించింది. ఈ నేపథ్యంలో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి అజయ్ సింగ్ రాజ్‌పుత్ ఈ నెల 5నే వారందరినీ దోషులుగా నిర్ధరించి, 16న శిక్ష ఖరారు చేశారు. మొత్తం 10 మంది నిందితులకు ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు మరణ శిక్ష విధించగా దోషుల్లో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు.

# పి హెచ్ సి లో రక్తదాన శిబిరం

**టీ మీడియా,సెప్టెంబర్ 28, కూసుమంచి:**
కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పి హెచ్ సి లో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో మొత్తం 60 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. సేకరించిన ప్రతి యూనిట్ రక్తం ముగ్గురు రోగులకు ఉపయోగపడే అవకాశం ఉంటుందని, దీనివల్ల ప్రాణాలను రక్షించడం, అవసరమైన రోగులకు రక్తదానం చేయడానికి ఎంతో దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.రక్తదాతల అమూల్యమైన సహకారానికి కృతజ్ఞతగా వారిని సత్కరించి, రక్తదాన ధృవీకరణ పత్రాలను (సర్టిఫికెట్లు) అందజేశారు.రక్తదాన శిబిరంలో పలు గ్రామాల సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, వైద్యులు, కేజీబీవీ ప్రిన్సిపాల్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం



చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిజీహెచ్ బ్లడ్ బ్యాంక్ సిఏఎస్, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీకాంత్, బ్లడ్ బ్యాంక్ బృందం, స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వి బి జి, రామ్ జి పథకం పనుల గుర్తింపు



**టీ మీడియా ,సెప్టెంబర్ 28 ,కూసుమంచి:** వి బి జి రాంజీ పథకం కింద విజీపిపి కార్యక్రమంలో భాగంగా సోమవారం కూసుమంచి మండలంలోని పలు గ్రామాలలో జరగాల్సిన పనుల గుర్తింపు జరిగింది. గ్రామాలలో అవసరమైన సామూహిక, మౌలిక వసతుల కల్పన కొరకు అవసరమైన పనులు చేయుటకు, అక్టోబర్ 1 వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో పనులను గుర్తించడం జరుగుతుందని కూసుమంచి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాటిపాముల జశ్వంత్ కుమార్ తెలిపారు. మండలంలోని పోచారం, కిష్టాపురం, చౌటుపల్లి,బోడియ తండ, గోరిలపాడు తండా, అజ్మీర హీరామాన తండ, మల్లాయిగూడెం, అగ్రహారం , కేశ్వాపురం, గట్టుసింగారం గ్రామపంచాయతీలో వి జి పి పి కార్యక్రమంలో భాగంగా సర్పంచులు, కార్యదర్శులు, విబి రాంజీ సిబ్బంది, ప్రజల భాగస్వామ్యంతో సోషల్ మ్యాప్, సహజ వనరుల మ్యాప్ తయారీతో పనులు గుర్తించడం జరిగిందని జస్వంత్ కుమార్ తెలిపారు.

# జపాన్ విద్యా పర్యటన చేసిన అధ్యాపకుడికి ఘన సన్మానం

**⏭ జపాన్‌లో విద్యకు అధిక ప్రాధాన్యం**



**టీ మీడియా,సెప్టెంబర్28,సింగరేణి(కారేపల్లి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన జపాన్ ఎడ్యుకేషన్ ఎక్స్‌పోజర్ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వచ్చిన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు జే.దుర్గాప్రసాద్‌ను కళాశాల అధ్యాపకులు,సిబ్బంది ఘనంగా సన్మానించారు.కళాశాల ప్రధానాచార్యులు విజయకుమారి అధ్యక్షతన సోమవారం అభినందన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానాచార్యులు కేఎస్ రామారావు,వాసిరెడ్డి శ్రీనివాస్,ఏన్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సింహాచలం మాట్లాడుతూ విద్యారంగంలో దుర్గాప్రసాద్ చేస్తున్న ప్రయోగాలు,విద్యార్థుల అభివృద్ధికి పడుతున్న శ్రమను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం జపాన్ ఎడ్యుకేషన్ ఎక్స్‌పోజర్‌కు ఎంపిక చేయడం అభినందనీయమన్నారు.జపాన్ పర్యటనతో ఆయనపై మరింత బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు.అధ్యాపకుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన జపాన్ విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.అక్కడి విద్యాబోధన విధానాలు,విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు,నైపుణ్యాభివృద్ధి పద్ధతులను ప్రత్యక్షంగా పరిశీలించినట్లు తెలిపారు.జపాన్‌లో అమలవుతున్న మంచి విధానాల్లో మన రాష్ట్ర విద్యావ్యవస్థకు అనువైన వాటిని గుర్తించి,వాటి అమలు సాధ్యాసాధ్యాలపై ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు చెప్పారు.జపాన్‌లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు మన విద్యార్థులకు అవకాశాలు ఉన్నాయని,ఉద్యోగ అవకాశాలు కూడా అందుబాటులో ఉన్నాయని వివరించారు.ముఖ్యంగా జపాన్‌లో అనుసరిస్తున్న కైజెన్,తొక్కతసు,ఇకీగాయ్,కింసుగి వంటి విధానాల స్ఫూర్తితో విద్యార్థుల్లో క్రమశిక్షణ,నిరంతర అభివృద్ధి,వ్యక్తిత్వ వికాసం,సమస్యలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించవచ్చని తెలిపారు.ఈ విధానాలకు సంబంధించిన పలు అంశాలపై అధ్యాపకులు,సిబ్బందికి అవగాహన కల్పించారు.అనంతరం ప్రధానాచార్యులు విజయకుమారి,అతిథులు, టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది దుర్గాప్రసాద్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి పరితపించిన వ్యక్తి హనుమంతు

**⏭ సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**



**టీ మీడియా,సెప్టెంబర్28,సింగరేణి(కారేపల్లి):** కారేపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన సీపీఐ గ్రామ మాజీ కార్యదర్శి,మాజీ హమాలీ కార్మికుడు,మత్స్యకార సొసైటీ సభ్యుడు చింతల హనుమంతు సోమవారం గుండెపోటుతో మృతి చెందారు.ఆయన ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు,బంధువులతో పాటు కమ్యూనిస్టు పార్టీ నాయకులు,కార్మికులు,మత్స్యకార సొసైటీ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.పలువురు నాయకులు హనుమంతు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.హనుమంతు భౌతికకాయంపై సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అరుణ పతాకాన్ని కప్పి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి హనుమంతు ఎంతో పరితపించారని,ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు.పార్టీ పట్ల నిబద్ధత,క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ప్రజా సమస్యలపై జరిగే పోరాటాల్లో ముందుండేవారని గుర్తుచేశారు.అణగారిన,పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు నిరంతరం పోరాడుతారని పేర్కొంటూ,హనుమంతు భౌతికంగా దూరమైనా ఆయన ఆలోచనలు,పోరాట స్ఫూర్తి కొనసాగుతాయని అన్నారు.ఆయన స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు,ఆందోళనలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి లతాదేవి,రావి శివరామకృష్ణ,మండల నాయకులు పుచ్చకాయల శ్రీనివాస్,వడ్డే వెంకటయ్య,తాత వెంకటేశ్వర్లు,బొల్ల రామస్వామి,చేరికూరి నరసయ్య,మల్లేష్,సుధాకర్ తదితరులు హనుమంతుకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# భారత యువతకు భగత్‌సింగ్ నిత్య ఆదర్శం

**⏭ డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆదేర్ల వినయ్‌కుమార్**



**టీ మీడియా,సెప్టెంబర్28,సింగరేణి(కారేపల్లి):** స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆదేర్ల వినయ్‌కుమార్ అన్నారు.భగత్‌సింగ్ 119వ జయంతిని పురస్కరించుకొని సోమవారం డీవైఎఫ్ఐ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వినయ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో యువత ఎదుర్కొంటున్న విద్య, వైద్యం,నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.విద్య, వైద్యం క్రమంగా వ్యాపారమయమవుతున్నాయని,సామాన్య కుటుంబాలకు నాణ్యమైన విద్య, వైద్యం భారంగా మారుతున్నాయని విమర్శించారు.చదువుకున్న యువతకు వారి విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు.ప్రభుత్వ రంగ సంస్థలు,ప్రజా సంపద విషయంలో కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తున్నాయని విమర్శించారు.మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు,పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతోందన్నారు.నిరుద్యోగం తీవ్ర సమస్యగా మారిందని పేర్కొంటూ,యువతకు ప్రకటించిన ఉద్యోగాలను భర్తీ చేయాలని,విద్యార్హతలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.విద్య,వైద్యం,ఉపాధి వంటి సమస్యలపై యువత సంఘటితంగా పోరాడాలని,భగత్‌సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చిలుముల భరత్,గడ్డం దిలీప్,గాదె నరేష్,తాళ్లూరి రాజా,కిన్నెర కిరణ్,వాడపల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓట్లు ఎర్నాల్మెంట్ చేసుకోవాలి



**టీ మీడియా, సెప్టెంబర్ 28 ,ఆత్మకూరు :** వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రం లో గల గెస్ట్ హౌస్ దగ్గర ఏర్పాటు చేసినటువంటి ఎమ్మెల్సీ ఓటు ఎర్నాల్మెంట్ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి పాల్గొన్నారు . రాబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్లో ప్రతి ఒక్కరు కూడా ఓటు ఎర్నాలమెంటు చేసుకొని ఓటు వేయాలని సూచించారు ఎమ్మెల్సీ అభ్యర్థి ఎవరు అయినప్పటికీ మన వంతు బాధ్యతగా మండల స్థాయిలో ఓట్లు ఎర్నాల్మెంటు చేసి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని సూచించారు.అనంతరం నారాయణపేట జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులుగా ఎన్నికైనటువంటి విష్ణువర్ధన్ రెడ్డి కి ఆత్మకూరు మండల అధ్యక్షునిగా, కన్వీనర్ గా ఎన్నికైనటువంటి మేడపల్లి మాసన్న, సంజీవ ని మండల బిజెపి అధ్యక్షుడు అశోక్ భూపాల్ యాదవ్ ఘనంగా సన్మానించడు.ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ యాదవ్ టౌన్ అధ్యక్షుడు మండల సురేష్ , 6 వార్డు కౌన్సిలర్ పుల్లారి భరత్ కుమార్ ,ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ మహేష్ గౌడ్ ,మక్తల్ కాన్స్టెన్సీ కో కన్వీనర్ రే చింతల శ్రీనివాసులు ,జిల్లా నాయకులు ఆంజనేయులు ముదిరాజ్ ,ఆనంద్ భగవంతు రెడ్డి , పి హరీష్ తిమ్మప్ప ,రవి , గోపాల్ రెడ్డి రవికుమార్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపూరి తరుణ్ జన్మదిన వేడుకలు



**టి మీడియా, సెప్టెంబర్ 28, ఖమ్మం రూరల్ :** సోషల్ మీడియా వేదికగా పీఎస్ఆర్ కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏపూరి తరుణ్‌కు తన జన్మదినం సందర్భంగా ప్రత్యేక గౌరవం దక్కింది. ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డుకు చెందిన పీఎస్ఆర్ సోషల్ మీడియా వారియర్ ఏపూరి తరుణ్ జన్మదిన వేడుకలను సోమవారం ఖమ్మంలోని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబురు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల సమక్షంలో జరిగిన ఈ వేడుకల్లో దయాకర్ రెడ్డి స్వయంగా తరుణ్‌తో కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరుణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
పీఎస్ఆర్ అభిమానిగా సోషల్ మీడియా వేదికగా పార్టీ కార్యక్రమాలు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తరుణ్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి అభినందించారు. సోషల్ మీడియా వేదికగా పీఎస్ఆర్ కోసం కృషి చేస్తున్న యువకుడి జన్మదిన వేడుకలు మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# పోలీస్ కానిస్టేబుళ్లకు పదోన్నతి



**⏭ ఇన్స్పెక్టర్ మురళి అభినందనలు**

**టీ మీడియా, సెప్టెంబర్ 28, ముదిగొండ:** స్థానిక పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తున్న కిషోర్, ఆలు నాయక్‌లు పదోన్నతి పొందారు. తమ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రమోషన్ పొందిన సందర్భంగా ఈరోజు ముదిగొండ ఇన్స్పెక్టర్ మురళి గారు వారిని ప్రత్యేకంగా అభినందించారు. స్టేషన్ ఆవరణలో వారికి శుభాకాంక్షలు తెలిపి, మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మురళి గారు మాట్లాడుతూ.. పదోన్నతి పొందిన సిబ్బంది భవిష్యత్తులో మరింత బాధ్యతాయుతంగా పనిచేసి శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకుంటారా?

**⏭ అర్హత, అప్లై విధానం ఇదే**

**టి మీడియా , సెప్టెంబర్ 28, హైదరాబాద్ బ్యూరో :** వరంగల్–ఖమ్మం–నల్గొండ, మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్? నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ల నమోదు ప్రక్రియకు ఎన్నికల సంఘం అధికారులు నేడు నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఈ ఏడాది నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తి చేసి మూడేళ్ల కాలం పూర్తయిన పట్టభద్రులు మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉంది. ఇందుకు గానూ ఓటరు వివరాలతో కూడిన ఫారం–18 నింపాల్సిన ప్రక్రియ ఉంటుంది. నవంబర్ 6వ తేదీ వరకు ఓటర్ల నమోదుకు ఎన్నికల అధికారులు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.
డీఈవోలు, ఈఆర్వోలు, ఏఈఆర్వోల ఆఫీస్?ల వద్ద ఫారం–18 పత్రాలను అందుబాటులో ఉంచనున్నారు. పోస్టు ద్వారా కూడా ఈఆర్వోలు, ఏఈఆర్వోలకు అప్లికేషన్లను పంపించవచ్చు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల సంఘం వెబ్‌సైట్ http://ceotelangana.nic.inలో ఆన్‌లైన్ ద్వారా కూడా అప్లికేషన్ ఫారాన్ని సమర్పించే వెసులుబాటు ఉంది.
వరంగల్–ఖమ్మం–నల్గొండ, మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల గడువు 2027 మార్చితో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 17న ఓటర్ల జాబితా షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు విడుదల చేశారు.

# ఆరోగ్యశ్రీ కాపాడండి



**టీ మీడియా, సెప్టెంబర్ 28, కూసుమంచి:**
కే జి బి వి పాఠశాల ద్వారా వెలువడుతున్న మురుగు నీటి నుండి గట్టుసింగారం డబుల్ బెడ్ రూమ్ ప్రజల ఆరోగ్యం కాపాడాలని తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం ఖమ్మం జిల్లా ఇన్చార్జి గుండా ఉపేందర్ రెడ్డి అధికారులను కోరారు.ఈ మేరకు సోమవారం కూసుమంచి మండల ప్రజావాణి కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులతో కలిసి ఎం పీ డీ వో తాటిపాముల జశ్వంత్ కుమార్ కి ఆయన వినతి పత్రం అందజేశారు.కే. జీ. బీ. వి విద్యాసంస్థ నుండి నేరుగా మురుగు నీరు కాలనీ గుండా ప్రవహించడంతో తీవ్ర దుర్గంధం వెలువడుతుందని, మురుగు నీటిలో దోమలు చేరి పిల్లలు, వృద్దులు, తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొన్నారు. ప్రజావాణిలో ఉపేందర్ రెడ్డి తో పాటు, మంద చంద్రశేఖర్ గౌడ్, ఏం. ఉపేందర్, బీ. ప్రసన్న కుమార్, ఎల్ నరేంద్ర బాబు తదితరులు వినతి పత్రాన్ని అందజేశారు.

## దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి..



**⏭ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**టీ మీడియా,సెప్టెంబర్28, ఖమ్మం:**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.సింగరేణి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన 8వ వార్డు సభ్యులు బి. రమేష్ గ్రామంలో 6 లక్షల అక్రమ బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని దీనికి సంబంధించి విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం లచ్చుగూడెం గ్రామానికి చెందిన రైతులు తమ గ్రామంలో అధికంగా పెసర పంట సాగు చేశామని మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా పెసలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరగా, డిఎం మార్క్ ఫెడ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కల్లూరు మండలం పేరువంచ గ్రామానికి చెందిన సత్యం సర్వే నెంబర్ 92/1/2 లోని ఎకరం పట్టా భూమి ఆక్రమణకు గురైందని దీనిపై విచారణ చేసి తన భూమి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం తురకగూడెం గ్రామానికి చెందిన కొమ్ము భాగ్యలక్ష్మి తనకు ఫైలేరియా పెన్షన్ 2022 లో మంజూరు అయిందని, తనకు ఈమధ్య పెన్షన్ నిలిపి వేయడం జరిగిందని ఈ పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురంపాడు గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



**టీ మీడియా,సెప్టెంబర్28, కరకగూడెం:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు, కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో కరకగూడెం మండలం అశ్వాపురంపాడు గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఆపరేషన్‌లో భాగంగా గ్రామంలోని ఇళ్లను తనిఖీ చేసి, అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ కార్యకలాపాలు మరియు నేరాలకు సంబంధించిన అంశాలపై పోలీసులు ఆరా తీశారు. గ్రామంలో నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ రెడ్డి గ్రామస్థులతో మాట్లాడుతూ, ఈ ఏడాది అశ్వాపురంపాడు గ్రామంలో మూడు నేర ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో నేరాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో నేరాలు పునరావృతం కాకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తున్నా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గుర్తించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని గ్రామస్థులకు తెలిపారు.అనంతరం గ్రామంలోని చిన్నారులకు దుస్తులను పంపిణీ చేశారు. పోలీసు శాఖ కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, ప్రజలతో మమేకమై వారి సంక్షేమానికి కూడా కృషి చేస్తుందని తెలిపారు. గ్రామస్థులు ఎలాంటి సమస్య ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు , ఎస్సై పివిఎన్ రావు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చింతల హనుమంతు మృతికి సీఐటీయూ సంతాపం

**⏭ కార్మిక ఉద్యమానికి ఆయన సేవలు మరువలేనివి**





**టీ మీడియా,సెప్టెంబర్28,సింగరేణి(కారేపల్లి):**
కారేపల్లి బీసీ కాలనీకి చెందిన మాజీ హమాలీ కార్మికుడు,మత్స్యకార సొసైటీ సభ్యుడు చింతల హనుమంతు సోమవారం గుండెపోటుతో మృతి చెందడం పట్ల సీఐటీయూ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.హనుమంతు భౌతికకాయాన్ని సీఐటీయూ నాయకుడు కే.నరేందర్ సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ గతంలో కారేపల్లి స్టేషన్ బజార్‌లో హమాలీ కార్మికుడిగా పనిచేసిన హనుమంతు కార్మికుల సమస్యల పరిష్కారానికి,సీఐటీయూ యూనియన్ కార్యకలాపాలకు తనవంతు సేవలు అందించారని గుర్తుచేశారు.కార్మికులతో కలిసిమెలిసి ఉంటూ వారి సమస్యలపై స్పందించేవారని తెలిపారు.ప్రస్తుతం మత్స్యకార సొసైటీ సభ్యుడిగా కొనసాగుతూ సొసైటీ కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొనేవారని పేర్కొన్నారు.హనుమంతు ఆకస్మిక మరణం కుటుంబ సభ్యులతో పాటు తోటి కార్మికులకు తీరని లోటని అన్నారు.హనుమంతు భౌతికకాయానికి సీఐటీయూ మండల నాయకుడు మక్కా సీతారాములు, రాయ మల్లు,ముళ్ళ ఏకాంబరం,స్టేషన్ బజార్ హమాలీలు ఏ. శ్రీరాములు,సైదులు,కోటయ్య తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి





**⏭ కేజీబీవీ సింగరేణిలో అవగాహన కార్యక్రమాలు**

**టీ మీడియా,సెప్టెంబర్28,సింగరేణి(కారేపల్లి):**
యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా వాటి వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన పెంపొందించుకోవాలని కేజీబీవీ సింగరేణి స్పెషల్ ఆఫీసర్ జి.ఝాన్సీ సౌజన్య సూచించారు.సోమవారం కేజీబీవీ సింగరేణిలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ వ్యాసరచన,క్విజ్,పోస్టర్ మేకింగ్ పోటీలను నిర్వహించారు.విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని మత్తు రహిత సమాజం ఆవశ్యకతను తమ రచనలు,చిత్రాల ద్వారా తెలియజేశారు.స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్య మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి ఆరోగ్యంపైనే కాకుండా కుటుంబ,సామాజిక,ఆర్థిక పరిస్థితులపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.విద్యార్థి దశ నుంచే మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన పెంపొందించుకొని వాటికి దూరంగా ఉండాలని సూచించారు.మత్తు పదార్థాల రహిత భారతదేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎం.విజయలక్ష్మి,ఎం.సమీనా,జి.అన్నపూర్ణ,బి.రామ,బి.వసంత తదితరులు పాల్గొన్నారు.

# విప్రో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కు ఎంపికైన యస్.బి.ఐ.టి. విద్యార్థులు

**టీ మీడియా,సెప్టెంబర్28,ఖమ్మం:**
ప్రముఖ అంతర్జాతీయ సంస్థ విప్రో అనుబంధ విప్రో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ కు తమ కళాశాలకు చెందిన 42 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ రంగం వైపే కాకుండా కోర్ బ్రాంచ్‌లకు సంబంధించిన ఉద్యోగాల వైపు కూడా ఉద్యోగ అవకాశాలను అన్వేషించడం ద్వారా సమాజంలో సమతుల్యత పాటించవచ్చని సూచించారు. ప్రొడక్షన్, మ్యానుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి రంగాలలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. చెన్నయ్ , బెంగుళూరు లో గల విప్రో సంస్థ ప్లాంట్‌లకు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో ఈ.సి.ఈ., ఈ.ఈ.ఈ., విభాగాలకు చెందిన 42 మంది విద్యార్థులు ఎంపికవ్వడం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి హర్షం వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైని ఉద్యోగానికి గాను ఎంపికైన విద్యార్థులకు 2.5 లక్షల వార్షిక ఆదాయం, పి.యఫ్, ఇన్సూరెన్స్ లతో పాటు ఇతర అలవెన్సులు అందుతాయని కళాశాల వైస్–ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. కోర్ బ్రాంచ్‌లు మనుగడ కష్టకాలమైన ఈ రోజులలో కూడా తమ విద్యార్థులకు విప్రో వంటి అంతర్జాతీయ సంస్థలో ఉద్యోగాలు దక్కించడంలో విజయం సాధించామని కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి. రాజ్‌కుమార్ తెలిపారు. ఎంబెడెడ్ సిస్టమ్స్, వి.ఎల్.యస్.ఐ., డిజిటల్ సిగ్నల్ ప్రాసెసింగ్ వంటి అంశాలపై తమ కళాశాలలో అందించిన నిరంతర శిక్షణా తరగతులు ఈ విజయానికి తోడ్పడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డా॥ యన్. సవిత, డా॥ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో పోలీసు అధికారుల బదిలీల కలకలం

**⏭ నలుగురు సిఐలకు స్థానచలనం..**

**⏭ ముగ్గురు ఐజీ ఆఫీస్‌కు రిపోర్ట్ చేయాలని ఆదేశాలు**

**టీ మీడియా,సెప్టెంబర్28, ఖమ్మం :**
పోలీసు కమిషనరేట్ పరిధిలో సి ఐ ల బదిలీలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. మల్టీ జోన్–1 ఐజీ సంతోష్ చంద్రశేఖర్ రెడ్డి జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం పలువురు సిఐలను బదిలీ చేయగా, ముఖ్యంగా ఖమ్మం నగరంలో కీలక బాధ్యతల్లో పనిచేస్తున్న నలుగురు అధికారులకు స్థానచలనం కలిగింది. ఖమ్మం ×× టౌన్ ఎస్‌హెచ్‌ఓగా పనిచేస్తున్న బొమ్మెర బాలకృష్ణ, ఖానాపురం హవేలీ ఎస్‌హెచ్‌ఓగా పనిచేస్తున్న రాదం భానుప్రకాష్, ఖమ్మం ట్రాఫిక్ పిఎస్ ఎస్‌హెచ్‌ఓగా ఉన్న బెల్లం సత్యనారాయణకు అధికారులకు నూతన పోస్టింగ్‌లు కేటాయించకపోవడం పోలీసు వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.
బదిలీ అయిన ఈ అధికారులను హైదరాబాద్‌లోని మల్టీ జోన్–1 ఐజీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొన్నారు. నగరంలోని నలుగురు సిఐల పరిధిలో కీలకమైన స్టేషన్ల బాధ్యతలు చూస్తున్న అధికారులలో ముగ్గురికి ఎలాంటి నూతన స్థానాలు కేటాయించకుండా నేరుగా ఐజీ ఆఫీస్‌కు రిపోర్ట్ చేయమనడం వెనుక కారణాలపై పోలీసు శాఖలో రకరకాల చర్చలు నడుస్తున్నాయి. రాజకీయ, పరిపాలనా కారణాలా లేక అంతర్గత వ్యవహారాల వల్ల పోస్టింగ్ ఇవ్వలేదా అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.
మరోవైపు నగరంలోని వివిధ స్టేషన్లకు కొత్త సిఐలను నియమించారు. సీఎస్‌బీలో పనిచేస్తున్న జ్ఞానదృష్టి రామకృష్ణను ఖమ్మం ×× టౌన్ ఎస్‌హెచ్‌ఓగా, ఇంటెలిజెన్స్ విభాగం నుంచి వచ్చిన ఎండి. సాధిక్ పాషాను ఖమ్మం × టౌన్ ఎస్‌హెచ్‌ఓగా నియమించారు. అలాగే ఖమ్మం × టౌన్ ఎస్‌హెచ్‌ఓగా ఉన్న తటిపాముల కరుణాకర్‌ను విఆర్ కు పంపి, రఘునాథపాలెం పిఎస్ అటాచ్‌మెంట్ ఇచ్చారు. ఉమెన్ పిఎస్ ఎస్‌హెచ్‌ఓగా ఉన్న నల్లమోతు చిట్టిబాబును ఖమ్మం ××× టౌన్ ఎస్‌హెచ్‌ఓగా బదిలీ చేయగా, ఖమ్మం ××× టౌన్ ఎస్‌హెచ్‌ఓ జిల్లేళ్లమూడి మోహన్‌బాబును కూడా ఐజీ ఆఫీస్‌కు రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. అలాగే సిటిసిలో ఉన్న కాగిటోజు శివప్రసాద్‌ను ట్రాఫిక్ పిఎస్ ఎస్‌హెచ్‌ఓగా నియమించారు. ఒకేసారి ఈ స్థాయిలో బదిలీలు జరగడం, అందులోనూ కీలక సీఐల్లో ముగ్గురికి స్థానచలనం కలిగి పోస్టింగ్ ఇవ్వకపోవడం ఖమ్మం నగర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# వెల్ఫేర్ అధికారులు తప్పనిసరిగా హాస్టళ్లలోనే ఉండాలి

**● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**● ఇకపై ఏ రాత్రి అయినా ఆకస్మిక తనిఖీలురిష్కరిస్తాంలి**

**టీ మీడియా,సెప్టెంబర్28, ఖమ్మం:**
రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తప్పనిసరిగా సంబంధిత హాస్టళ్లలోనే అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమం కంటే ముఖ్యమైనది మరొకటి లేదని,విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.రాష్ట్రంలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణ, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్‌లతో కలిసి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూరెసిడెన్షియల్ విద్యాసంస్థల వద్ద హాస్టల్ వెల్ఫేర్ అధికారులు అందుబాటులో లేకపోవడం వల్లే అనేక సమస్యలు వస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇకపై జిల్లాలో ఏ రాత్రి అయినా ఏ హాస్టల్‌నైనా ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, తనిఖీ సమయంలో సంబంధిత హాస్టల్ వెల్ఫేర్ అధికారి అక్కడ అందుబాటులో లేకుంటే వెంటనే సస్పెండ్ చేస్తామని స్పష్టం చేశారు. ప్రతి హాస్టల్ వెల్ఫేర్ అధికారి తప్పనిసరిగా సంబంధిత హాస్టల్ లోనే ఉండాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

వారానికి రెండు హాస్టళ్లలో ఆకస్మిక తనిఖీలు

సూపర్వైజింగ్ అధికారులు వారానికి కనీసం రెండు హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తనిఖీలకు ముందుగా ఎలాంటి సమాచారం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. పట్టణ పరిసర ప్రాంతాల్లోని హాస్టళ్లకే పరిమితం కాకుండా జిల్లా అంతర్గత ప్రాంతాల్లోని హాస్టళ్ల నుంచి తనిఖీలు ప్రారంభించాలని సూచించారు.ఇకపై తాను కూడా రాత్రి వేళల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. హాస్టళ్లలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని దాచాల్సిన అవసరం లేదని, తన దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

నాణ్యమైన ఆహారమే అందించాలి

ప్రతి హాస్టల్ పరిధిలో వంట సిబ్బంది నిబంధనలను సక్రమంగా పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన, శుచికరమైన, రుచికరమైన ఆహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.హాస్టళ్లకు సరఫరా అయ్యే ఆహార పదార్థాల నాణ్యతను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. నాణ్యత లేని ఆహార పదార్థాలను ఎట్టి



పరిస్థితుల్లోనూ స్వీకరించవద్దని, నాణ్యత సరిగా లేకుంటే వాటిని వెంటనే తిరిగి పంపించాలని స్పష్టం చేశారు.అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న వంట సిబ్బంది, ఇతర సిబ్బందిలో ఎవరైనా విధులను సక్రమంగా నిర్వహించకపోతే వారిని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

కీలక సమస్యలకు యాక్షన్ టేకన్ రిపోర్ట్ తప్పనిసరి

తనిఖీల సమయంలో కీలకమైన సమస్యలను గుర్తించిన అనంతరం వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలపై యాక్షన్ టేకన్ రిపోర్ట్ తప్పనిసరిగా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యలను గుర్తించడంతోనే సరిపెట్టకుండా, వాటి పరిష్కారం పూర్తయ్యే వరకు పర్యవేక్షించాలని సూచించారు. హాస్టల్‌లో వంట సిబ్బంది, ఇతర సిబ్బందికి సెలవులు ఇచ్చే విషయంలో సమన్వయంతో వ్యవహరించాలని, అవసరమైన సమయంలో సిబ్బంది అందుబాటులో లేకుండా చేసే పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

అవసరమైన సౌకర్యాలకు వెంటనే ప్రతిపాదనలు

విద్యార్థుల సౌకర్యార్థం హాస్టళ్లలో ఏవైనా వస్తువులు లేదా ఇతర సదుపాయాలు అవసరమైతే వెంటనే ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ పరిధిలో అందుబాటులో ఉన్న నిధుల నుంచి అవసరమైన మేరకు నిధులు మంజూరు చేసి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

మన పిల్లల మాదిరిగానే గురుకులాల నిర్వహణ

విద్యార్థుల సంక్షేమం కంటే ముఖ్యమైనది మరొకటి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. మన పిల్లలు ఉంటే ఎలా ఉండాలని మనం కోరుకుంటామో, అదేవిధంగా గురుకులాలను కూడా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ప్రతి హాస్టల్‌లో విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు.

రెండు రోజులు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు

ప్రతి నెల రెండవ, నాలుగవ బుధవారం సంబంధిత గ్రామపంచాయతీ లేదా మున్సిపాలిటీకి చెందిన పారిశుధ్య బృందం సంబంధిత గురుకుల విద్యాసంస్థకు వచ్చి ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, మైనారిటీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఫిరంగి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలి



**● జిల్లా కలెక్టర్ అంకిత్**

**టీ మీడియా,సెప్టెంబర్28, పాల్వంచ:**
ప్రజల నుంచి స్వీకరించే ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. భూ సంబంధిత సమస్యలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాలు, ఉపాధి, పింఛన్లు, గృహాలు, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూలి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపేందుకు ప్రజావాణి కార్యక్రమం కీలక వేదికగా పనిచేస్తుందన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావివ్వరాదని స్పష్టం చేశారు.తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని, క్లిష్టమైన సమస్యలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంతో పాటు మండల స్థాయిలోని ఎంపీడీఓ కార్యాలయాల్లో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమకు సమీపంలోని ఎంపీడీఓ కార్యాలయాల్లోనే వినతులు సమర్పించి, స్థానిక స్థాయిలో సమస్యల పరిష్కారం పొందవచ్చన్నారు. వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలను సమర్పించడం ద్వారా సమస్యల పరిష్కార ప్రక్రియను మరింత వేగవంతం చేయవచ్చని తెలిపారు.

ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని వినతులు

పాల్వంచ మండలం బసవతారక కాలనీకి చెందిన బానోతు వీరు నాయక్, సోములగూడెం రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 62/85లోని 5.31 కుంటల వ్యవసాయ భూమికి విద్యుత్ సదుపాయం కల్పించేందుకు ఎన్‌ఓసీ సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరుతూ వినతి సమర్పించారు. పట్టా లేని కారణంగా ఎన్‌ఓసీ జారీ చేయడం లేదని, తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసినప్పటికీ జాప్యం జరుగుతోందని వివరించారు. ఈ వినతిని పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో, విద్యుత్ శాఖ అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేశారు.అశ్వారావుపేట మండలం గుర్రాలచెరువు గ్రామానికి చెందిన బొక్క అనసూర్య, తన కుమార్తె మొదటి కాన్పు ఆర్థిక సహాయం కోసం జిల్లా కార్మిక శాఖలో దరఖాస్తు చేసి రెండేళ్లు గడిచినా ఇప్పటివరకు క్లెయిమ్ మొత్తం ఖాతాలో జమ కాలేదని తెలిపారు . తనకు రావాల్సిన ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరుతూ సమర్పించిన వినతిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కార్మిక శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.అన్నపురెడ్డిపల్లి మండలానికి చెందిన వడ్లనపు లత, డిగ్రీ వరకు చదివిన తనకు అంగన్వాడీ హెల్పర్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ వయస్సు కొన్ని నెలలు అధికంగా ఉందనే కారణంతో దరఖాస్తును నిరాకరిస్తున్నారని తెలిపారు. తన దరఖాస్తును మరోసారి పరిశీలించి న్యాయం చేయాలని కోరుతూ సమర్పించిన వినతిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.మణుగూరు మండలం ఆర్లపురం గ్రామానికి చెందిన తాటి వెంకటమ్మ, సర్వే నంబర్ 17లోని 1.20 కుంటల భూమి సింగరేణి ఓపెన్‌కాస్ట్ పరిధిలో కోల్పోతున్నానని తెలిపారు. అయితే రికార్డుల్లో 0.24 కుంటల భూమి మాత్రమే నమోదై ఉండగా, మిగిలిన 0.36 కుంటల భూమి రికార్డుల్లో నమోదు కాలేదని తెలిపారు .

## దూసుకెళ్లిన లారీ కంటైనర్ అక్కడికక్కడే మృతి



**టీ మీడియా, సెప్టెంబర్ 28, పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని రంగాపూర్ గ్రామ పరిదిలో సోమవారం ఉదయం భారత్ పెట్రోల్ పంపు సమీపంలో స్కూటీ అదుపుతప్పి కిందపడిపోయాడు. వెనకాలే వస్తున్న భారీ వాహనం లారీ కంటైనర్ కిందపడ్డ స్కూటరిస్ట్ పైనుండి దూసుకువెళ్ళింది అక్కడికక్కడే మరణించాడు మృతుడు కర్నూలు జిల్లా వాసిగా తెలుస్తోంది స్కూటీ నెం ాూా 39 ాూ 1849 మృతుడిని 108 లో వనపర్తి ఏరియా హాస్పిటల్ మార్చురీ కి తరలించారు వివరాలు తెలియాల్సివుంది సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై వివరాలు సేకరిస్తున్నారు

## నున్నా మాధవరావు మృతి కార్మిక రంగానికి తీరని లోటు

**● మున్నూరు కాపు రాష్ట్ర జేఏసీ కమిటీ**

**టి మీడియా , సెప్టెంబర్ 28, ఖమ్మం :**
నగర మినీ ట్రాలీ యూనియన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు నున్నా మాధవరావు 83 సంవత్సరాలు ఆయన సోమవారం తెల్లవారుజామున హార్ట్ అటాక్ తో హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు.ఆయన మృతి పట్ల మున్నూరు కాపు రాష్ట్ర జిల్లా జేఏసీ కమిటీ నాయకులంతా కలిసి తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు రాష్ట్ర జేఏసీ కమిటీ మాట్లాడుతూ.. నున్నా మాధవరావు అనే వ్యక్తి కార్మిక రంగంలో సీనియర్ నాయకుడిగా తనదైన సేవలను అందించారనీ,ముఖ్యంగా ఖమ్మం నగర మినీ ట్రాలీ కార్మికుల సమస్యలు, వారి సంక్షేమం కోసం ఆయన కృషి చేశారనీ. మినీ ట్రాలీ యూనియన్ అధ్యక్షుడిగా కార్మికుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వారి హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పనిచేశారని గుర్తు చేసుకున్నారు...

మున్నూరు కాపు రాష్ట్ర జేఏసీ కమిటీ సంతాపం....

నున్నా మాధవరావు మృతిపై మున్నూరు కాపు



రాష్ట్ర జేఏసీ కన్వీనర్ మదూరి సైదారావు తో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు యర్రా అప్పారావు,కమిటీ సభ్యులు అంతా కలిసి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు..అదేవిధంగా మున్నూరు కాపు రాష్ట్ర జేఏసీ కన్వీనర్ మదూరి సైదారావు తో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు యర్రా అప్పారావు కలిసి మాట్లాడుతూ..మాధవరావు మరణం ఖమ్మం నగర కార్మిక రంగానికి తీరని లోటని అన్నారు. కార్మికుల కోసం ఆయన అందించిన సేవలు, చేసిన కృషి చిరస్మరణీయంగా నిలిచిపోతాయని తెలిపారు..

# తాగునీటికి తండ్లాట..

**● ఖాళీ బిందెలతో గ్రామస్తుల నిరసన**

**టి మీడియా , సెప్టెంబర్ 28, నారాయణపేట :**
తాగునీటి కోసం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం వల్లంపల్లి గ్రామస్తులు ఖాళీ బిందెలతో నిరసనకు దిగారు. కొద్దిరోజులుగా గ్రామంలో నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో మహిళలు, వృద్ధులు, యువకులు, చిన్నారులు సోమవారం తెల్లవారుజామున గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు.

గ్రామంలో రెండేళ్ల క్రితం కొత్తగా ఓవర్‌హెడ్ ట్యాంకును నిర్మించినప్పటికీ ఇప్పటివరకు వినియోగంలోకి తీసుకురాలేదని గ్రామస్తులు తెలిపారు. దీంతో ట్యాంకు నిరుపయోగంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఒకటో వార్డులోని పాత ట్యాంకు నుంచే నీటి సరఫరా కొనసాగుతున్నందున మిగతా ఏడు వార్డులకు తాగునీటి సమస్య ఏర్పడిందని పేర్కొన్నారు.

బోర్లు ఉన్నా.. కరెంటు కష్టాలు

తాగునీటి అవసరాల కోసం బోరుబావులపై ఆధారపడాల్సి వస్తోందని గ్రామస్తులు తెలిపారు. అయితే తరచూ విద్యుత్ కోతలు ఉండటంతో బోర్ల నుంచి నీటిని తోడుకోవడం కూడా




ఇబ్బందిగా మారిందన్నారు. ఒకవైపు వినియోగంలోకి రాని నీటి ట్యాంకు.. మరోవైపు విద్యుత్ కోతలతో తాగునీటి కోసం నిత్యం ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

ధర్నాకు దిగుతాం

తాగునీటి సమస్యను పరిష్కరించాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించినా స్పందన లేదని గ్రామస్తులు ఆరోపించారు. వెంటనే కొత్త ఓవర్‌హెడ్ ట్యాంకును వినియోగంలోకి తీసుకువచ్చి అన్ని వార్డులకు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే మండల, జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.

## యూఎల్‌సీ భూములపై ప్రభుత్వం కీలక నిర్ణయం

**టి మీడియా , సెప్టెంబర్ 28, హైదరాబాద్ బ్యూరో :**
అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిధిలోని కాలనీల్లోని భూముల క్రమబద్ధీకరణకు తెలంగాణ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ నిర్ణయంతో 15 వేల కుటుంబాలకు ఊరట లభించనుంది. సెక్షన్ 22ఏలోని (నిషేధిత భూముల జాబితా) సీలింగ్ భూములకు చిక్కులు తొలగిపోనున్నాయి. భూ సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.

ఏళ్లుగా క్రమబద్ధీకరణ జరగక పూర్తి స్థాయి హక్కులు దక్కని సీలింగ్ భూముల్లోని నివాసాలకు ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. పట్టణ భూ గరిష్ఠ పరిమితి చట్టం భూముల్లోని కాలనీలకు విముక్తి కల్పించేందుకు మెమో నంబర్? 48062ను జారీ చేసింది. ఇటీవల శాసనసభ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి 22ఏ నిషేధిత జాబితాలో నమోదైన అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూముల్లోని ఇళ్ల క్రమబద్ధీకరణ చేపడతామని భరోసా ఇచ్చారు.

ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులతో పలుమార్లు సమీక్షలు నిర్వహించి మెమో జారీకి నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ క్యూర్ పరిధితో పాటు అన్ని జిల్లాల్లో ఉన్న యూఎల్?సీ భూముల దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు.